# మన విశ్వం

## గ్రహాలు

1. బుధ గ్రహం సూర్యుని చుట్టూ పరిభ్రమించడానికి పట్టే కాలం?

జ. 88రోజులు

2. తక్కువ ద్రవ్యరాశి ఉన్న గ్రహం?

జ. బుధుడు

3. ఎక్కువ ద్రవ్యరాశి ఉన్న గ్రహం?

జ. బృహస్పతి

4. సౌరకుటుంబంలో గ్రహాల వరుస క్రమంలో భూమి మూడోది అయితే పరిమాణంలో దాని స్థానం?

జ. 4వ స్థానం

5. శుక్రగ్రహం సూర్యుని చుట్టూ పరిభ్రమించడానికి పట్టే కాలం?

జ. 225 రోజులు

6. ఏగ్రహానికి సూర్యుని చుట్టూ పరిభ్రమణం చేయడానికి ఎక్కువ సమయం పడుతుంది?

జ. నెప్ట్యూన్(169 సంవత్సరాలు)

7. ఏ గ్రహాల మధ్య ఎక్కువ ఆస్టరాయిడ్స్ ఉన్నాయి?

జ. కుజ – బృహస్పతి గ్రహాల మధ్య

8. పగలు అతిమ వేడిగా, రాత్రి చల్లగా ఉండే గ్రహం?

జ. బుధుడు

9. దట్టమైన మేఘాలతో కప్పి ఉండడం వల్ల సూర్యకాంతి సైతం ఓ గ్రహ తలాన్ని చేరలేదు? ఆ గ్రహం ?

జ. శుక్ర గ్రహం

10. కిలోమీటర్ల మందంతో మంచుపొరలు ఉండడం వల్ల అతి చల్లగా ఉండే గ్రహం?

జ. శని గ్రహం

11. ఏ గ్రహంపై ఆక్సిజన్, నీటి ఆవిరితో కూడిన వాతావరణం కల్గి రాళ్ల మధ్య జీవం ఉండడానికి అవకాశం ఉందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు?

జ. అంగారకుడు(కుజుడు)

12. భూమి పై రాత్రి, పగలు ఏర్పడడానికి కారణం?

జ. భూమి ఆత్మభ్రమణం వల్ల

13. సూర్యుని నుంచి కాంతి భూమికి చేరడానికి పట్టే కాలం?

జ. 8.3 నిమిషాలు

14. ఓ కాస్మిక్ సంవత్సరానికి పట్టే కాలం?

జ. $225 \times 10^6$ సంవత్సరాలు

15. ఏ గ్రహానికి ఆత్మ పరిభ్రమణ కాలం ఎక్కువ?

జ. శుక్రుడు(243 రోజులు)

16. ఏ గ్రహానికి ఆత్మపరిభ్రమణ కాలం తక్కువ?

జ. గురుడు(బృహస్పతి)(9గం.5ని.30సె)

17. అన్నింటికంటే ప్రకాశవంతమైన గ్రహం?

జ. శుక్రుడు

18. ఎరుపు రంగులోఉన్న గ్రహం?

జ. అంగారకుడు(రెడ్ ప్లానెట్)

19. ఉప గ్రహాలు లేని గ్రహాలు?

జ. బుధుడు, శుక్రుడు

20. ఎక్కువ ఉపగ్రహాలు ఉన్న గ్రహం ?

జ. శని(21)

21. బృహస్పతికి ఉన్న ఉపగ్రహాల సంఖ్య?

జ. 16

22.యురేనస్‌కు ఉన్న ఉపగ్రహాల సంఖ్య 15, అయితే నెప్ట్యూన్‌కు ఉన్న ఉపగ్రహాల సంఖ్య?

జ. 8

SAKSHI